క్లుప్తంగా...

కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడిగా మహేశ్‌గౌడ్



ఘట్‌కేసర్: మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడిగా ఘనాపూర్ గ్రామానికి చెందిన వేముల మహేశ్‌గౌడ్ వరుసగా రెండోసారి ఎన్నియ్యాడు. ఈ మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ ఎంపికతో మరింత బాధ్యత పెరిగిందని, ఎంపిక చేసినందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే బీ బ్లాక్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఘనాపూర్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

ఆర్టీసీ కార్మికులకు ప్రగతి చక్రం పురస్కారాలు



మేడ్చల్: ఉత్తమ సేవలు అందించిన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు ప్రగతి చక్రం పురస్కారాలను మేడ్చల్ డిపోలో మంగళవారం అందజేశారు. మేనేజర్ సుధాకర్ కార్మికులను సన్మానించి వారికి పురస్కారాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డీఎం రామారావు, ఏఈ జగదీష్, సూపరింటెండెంట్ సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనాపూర్‌లో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్



ప్రారంభిస్తున్న సర్పంచ్ గోపాల్‌రెడ్డి

ఘట్‌కేసర్: ఘనాపూర్‌లోని ఐదో వార్డు ఎన్టీపీసీ పవర్ గ్రిడ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌పార్మర్‌ను సర్పంచ్ గోపాల్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మహేశ్‌గౌడ్, వార్డు సభ్యురాలు శోభ, జంగయ్య, మర్మధరావు, పాపిరెడ్డి, రాజు, చంద్రయ్య, ఎల్లయ్య, వెంకటేశ్, పరుశురాములు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

శామీర్‌పేట్: రోడ్డు ప్రమాదంలో వ్యకి మృతి చెందగా మరొకరికి గాయలైన ఘటన సోమవారం అర్ధరాత్రి శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని సుచిత్రకు చెందిన కృష్ణ, జగ్గంగూడ గ్రామానికి చెందిన వెంకటేష్ ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. అలియాబాద్ గ్రామ సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టారు. ఈ ఘటనలో కృష్ణ అక్కడికక్కడే మృతిచెందగా వెంకటేష్‌కు గాయాలయ్యాయి. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా..



- బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నెన్నో పథకాలు
- గృహలక్ష్మి పత్రాల మంజూరులో మంత్రి మల్లారెడ్డి

సాక్షి, మేడ్చల్ జిల్లా: పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా వారి బాగు కోసం సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకానికి సంబంధించిన మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలపక్షపాతిగా వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, విజయవంతం కొనసాగిస్తున్నారని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు అనే నానుడిని సీఎం కేసీఆర్ అన్నీ తానై ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. గర్భిణుల నుంచి పిల్లలు పుట్టేంత వరకు అన్ని రకాల పౌష్టికాహారాలు అందజేస్తున్నామన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇల్లు లేని ఖాళీ స్థలం ఉన్న 1200 మంది అర్హులైన లబ్ధిదారులకు గృహలక్ష్మీ పథకం కింద మంజూరు పత్రాలను అందజేశామన్నారు. అర్హులైన వారందరికీ ఇంటి నిర్మాణానికి డబ్బులు అందజేసేలా చూసే బాధ్యత తనదేనని అన్నారు. మాట తప్పని చేతల ప్రభుత్వంగా బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ బేస్త వెంకటేష్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జిల్లా రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస మూర్తి, తహశీల్దార్ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకోకపోతే.. పోరాటం చేస్తాం

కలెక్టరేట్‌లో మంత్రికి వినతి పత్రం అందజేత



సాక్షి, మేడ్చల్‌జిల్లా: అపరిష్కృతంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీల అధ్వర్యంలో మంగళవారం జీపీ వర్కర్స్ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డికి జీపీ వర్కర్స్ యూనియన్ జేఏసీ జిల్లా నాయకులు ఉన్ని కృష్ణ, శివబాబు వినతి పత్రం అందజేశారు. పంచాయతీల్లో పనిచేసే కార్మికులకు మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్‌కలెక్టర్లు, గుమస్తాలకు స్పెషల్ స్టేటస్ కలిస్తూ పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని కార్మికులు పేర్కొన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు, 8 గంటల పని విధానం, వారాంతపు, పండుగ సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్లు కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులకు సంబంధిత పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే.. వచ్చేనెల 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. బుధవారం కూడా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తామన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2 నుంచి సమ్మెకు మళ్లీ వెళ్లాలని యోచిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీపీ వర్కర్స్ యూనియన్ జేఏసీ జిల్లా నాయకులు ఉన్నికృష్ణ, లింగస్వామి, కిష్టప్ప, శివ బాబు, శ్రీకాంత, పోచయ్య, భారతి సంతోష, గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించడం సంతోషకరం



మేడ్చల్‌రూరల్: ప్రతి రంగంలో మహిళలు నిర్ణయాత్మక శక్తులుగా ఎదగడం ఎంతో అభినందనీయమని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరి టీవీ రెడ్డి అన్నారు. నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్స్ సహకారంతో కళాశాలలో ఉమెన్స్ ఇన్ డెసిషన్ మేకింగ్ రోల్స్ ఇన్ కార్పొరేట్‌పై మూడు రోజుల నేషనల్ సెమినార్ నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న పలు రంగాల ప్రతినిధులు కార్పొరేట్ రంగంలో మహిళల పాత్రపై వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించడం సంతోషకరం అన్నారు. జేఎన్‌టీయూహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శైలజ, ప్రతినిధులు ఆఫిఫా జహానా, శ్రీనిత్య, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, కన్వీనర్ విజయలక్ష్మి, పీఆర్వో రవిసుధాకర్, ఏవో హరిప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మేడ్చల్‌లో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మేడ్చల్: స్వచ్ఛత హీ సేవా స్వచ్ఛత లీగ్ ఐఎస్ఎల్ 2.0 కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని 1, 9, 11, 16 వార్డుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. పర్యావరణానికి హాని చేసే వాటిని సాధ్యమైనంత వరకు వాడొద్దని అన్నారు. స్వచ్ఛత కోసం విద్యార్థుల చేత అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. రోడ్లపై ముగ్గులు వేసి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమానాగరాజు, లావణ్య హన్మంత్‌రెడ్డి, మానస శ్రవన్‌కుమార్‌గుప్తా, నాగరాజు, ఎన్విరార్‌మెంట్ ఏఈ జ్ఞానేశ్వర్, ఆర్ఓ రాంచందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఆర్పీ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి : మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య



ఘట్‌కేసర్‌లో వైద్యశిబిరాన్ని పర్యవేక్షిస్తున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య, వైస్ చైర్మన్ మాధవరెడ్డి

ఘట్‌కేసర్: స్వచ్ఛ ఘట్‌కేసర్ మున్సిపాలిటీగా చేయడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య అన్నారు. మున్సిపాలిటీలోని 12 వార్డు అంబేడ్కర్ భవనంలో పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా వైద్య శిబిరాన్ని వైస్ చైర్మన్ మాధవరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో ఉండే కార్మికులు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉంటారని, వారి ఆరోగ్య పరిరక్షణ కోసం గుండె సంబంధిత పరీక్షలతో పాటు అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. మహిళా కార్మికులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆంజనేయులుగౌడ్, అనురాధ, మల్లేశ్, పద్మారావు, జహంగీర్, రవీందర్, వైద్యులు, పారిశుద్ధ్య కార్మికులు, జంగయ్యయాదవ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లాన్ టెన్నిస్ పోటీలకు ఎంపిక

ఘట్‌కేసర్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 29న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లాన్ టెన్నిస్ పోటీలో పాల్గొనేందుకు జిల్లా జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా క్రీడల కార్యదర్శి వినోద్‌కుమార్ తెలిపారు. పోటీలో పాల్గొనే అండర్-14, అండర్-17 బాలబాలికలు 29న ఉదయం 7 గంటలకు రిపోర్ట్ చేయాలని కోరారు. క్రీడాకారుల అర్హత ఫామ్‌తో పాటు బోనాఫైడ్, ఆధార్ కార్డు, గత ఏడాది ప్రోగ్రెస్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. వివరాలకు ఫోన్: 9848629192, 8374461481.

వివాన్‌కి అరుదైన పురస్కారం



ప్రశంసాపత్రం, మెడల్‌తో వివాన్

అల్వాల్: అతి చిన్న వయసులో అరుదైన రికార్డు సృష్టించి నోబుల్ వరల్డ్ రికార్డ్ బుక్స్‌లో స్థానం సంపాదించాడు కలివే వివాన్. అల్వాల్, జొన్నబండ, బృందావన్ కాలనీలో నివాసముండే పురుషోత్తం, అను ప్రియాంక దంపతుల కుమారుడు వివాక్ వయస్సు ఒక సంవత్సరం. ప్రపంచంలో అతి తక్కువ సమయంలో స్టాక్ ద రింగ్స్ ఇన్ పోల్(రింగులను సైజు ప్రకారం పద్ధతిలో పేర్చడం) ప్రక్రియలో 72 సెంకండ్లలో పూర్తిచేసి రికార్డు సృష్టించి మెడల్, ప్రశంస ప్రతం అందుకున్నాడు. తల్లిదండ్రులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా విధులు నిర్వహిస్తుండగా తాత రామకోటేశ్వరరావు మాజీ రైల్వే ఉద్యోగి మెజిషియన్, మిమిక్రీ కళాకారుడు, వివాన్‌కి బంధువులు, మిత్రులు అభినందించారు.

ఘనంగా నాస్వి సిల్వర్ జూబ్లీ వేడుకలు

మల్కాజిగిరి: నాస్వి(నేషనల్ అసోషియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా) 25వ వార్షికోత్సవం మల్కాజిగిరి వెండర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. నాయకులు షేక్‌బాజిబాష, యాదగిరి, శ్రీనివాస్, లక్ష్మయ్య, హన్మంతు, వెంకటేష్, సువర్ణ, ఎల్లమ్మ, రాజు పాల్గొన్నారు.

కల్తీ అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రంపై పోలీసుల దాడి

ఉప్పల్: కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న వ్యక్తిని మల్కాజిగిరి ఎస్‌వోటీ, ఉప్పల్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఓల్డ్ రామంతాపూర్‌లో కొంత కాలంగా రసాయనాలు వాడుతూ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తూ అందంగా ప్యాక్ చేసి హోటళ్లు, షాపులకు సరఫరా చేస్తున్నారనే సమాచారం అందుకున్న ఎస్‌వోటీ పోలీసులు మంగళవారం ఆ స్థావరంపై దాడి చేశారు. పాత రామంతాపూర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అబ్దుల్(25)ను అదుపులోకి తీసుకున్నారు. భారీగా అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.

నాగారంలో అభివృద్ధి పనులకు రూ.2.41 కోట్లు



మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో రూ.2.41 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో సీసీరోడ్లు, అంతర్గత మురుగు కాల్వల నిర్మాణాలకు నిధులు కేటాయించాలని సమావేశంలో నిర్ణయించినట్లు చెప్పారు. ఇప్పటికే వివిధ వార్డుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. సమావేశంలో కమిషనర్ రాజేంద్రకుమార్, వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, డీఈఈ రఘు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో హరితహారం



ఎన్ఎఫ్‌సీనగర్‌లో మొక్కలు నాటుతున్న కమిషనర్ సాబేర్ అలీ, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, సీఐ

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని ఎన్ఎఫ్‌సీనగర్ సీ-2 గ్రౌండ్‌లో డీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో సంకల్ప తరువు సౌజన్యంతో మంగళవారం హరితహారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కమిషనర్ సాబేర్ అలీ, సీఐ మహేందర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ రమాదేవితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతిలో పచ్చదనం పెంచి భావితరాలకు మంచి వాతావరణం అందజేయాలన్నారు. సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటికో కెమెరా ఏర్పాటు చేసుకోవాలని శాంతి భద్రతలో పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అనురాధ, ఆంజనేయులుగౌడ్, సంకల్ప తరువు స్టేట్ కో ఆర్డినేటర్ శేఖర్, డీసీబీ రీజినల్ హెడ్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ హెడ్ విజయసారథి, బ్రాంచ్ మేనేజర్ సంపత్‌కుమార్, హెచ్ఆర్ హెడ్ దిలీప్, విజయ్, విమల, శివ, శశికళ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాగారం వాసులు

మంత్రి మల్లారెడ్డి సమక్షంలో పార్టీలోకి నాగారంవాసులు

కీసర: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన నేతలు, వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో వివిధ పార్టీలకు చెందిన నేతలతో పాటు వివిధ కాలనీవాసులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్‌యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, నేతలు గండి అంజయ్యగౌడ్ శ్రీనివాస్, యమున, కవిత, సుబ్బమ్మ, పద్మయాదగిరి, జ్యోతి, ప్రసన్న, సుజాత, స్వప్న తదితర 300 మంది మహిళలు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో పరిస్థితులపై హోంమంత్రి ఆరా



అల్వాల్‌లోని గొట్టిముక్కల శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో హోంమంత్రి మహమూద్ అలీ

అల్వాల్: తెలంగాణ ఉద్యమకారుడు గొట్టిముక్కల శ్రీనివాస్‌గౌడ్, జ్యోతిగౌడ్ నివాసానికి మంగళవారం రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ వచ్చారు. మల్కాజిగిరి నియోజకవర్గం పరిస్థితులపై ఆరా తీశారు. 14 ఏళ్ల ఉద్యమ అనుబంధంతో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఇందులో వేరే ఉద్దేశం ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ కేటాయించినా కలిసి పనిచేయాలని, అభ్యర్థిని గెలుపించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటరెడ్డి, ట్రాఫిక్ సీఐ నాగేశ్వరరావు, అల్వాల్ సీఐ ఆనంద్‌కిషోర్, నాయకులు ఆనంద్, సంపత్, బసవరాజు తదితరులు ఉన్నారు.

చాకలి ఐలమ్మ..నేటి తరానికి ఆదర్శం



గుండ్లపోచంపల్లిలో నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

ప్రతి ఒక్కరూ వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. పలు ప్రాంతాల్లో ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు పెద్దఎత్తున నివాళులర్పించారు. సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ నేటితరానికి ఆదర్శమని అన్నారు.



మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి



ఘట్‌కేసర్‌లో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న మాధవరెడ్డి, నారాయణ



నాగారంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో బీజేపీ నేత జూపల్లి నరేష్ తదితరులు



అన్నోజిగూడలో నివాళులర్పిస్తున్న పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డి



గౌడవెల్లిలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



గణనాథుడి పూజల్లో ఈడెన్ గార్డెన్ కాలనీవాసులు



121 రకాల వంటకాలతో నైవేద్యం సమర్పించిన భక్తులు



మేడ్చల్‌లో వినాయక మండపం వద్ద మంత్రి మల్లారెడ్డి తదితరులు



ఘట్‌కేసర్ యూనివర్సల్ యూత్ వద్ద కమిషనర్ సాబేర్ అలీ, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, సీఐ



ఘట్‌కేసర్ బాలాజీనగర్ డైమాండ్ యూత్ వద్ద అన్నదానంలో చైర్ పర్సన్ పావనీజంగయ్య